
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 110 | శనివారం 8 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 3/-



# ‘ఢీ’ఎస్సీ

## 2025 నియామకాలపై రాజకీయ వేడి

## నియామకాల్లో అక్రమాలపై సీబీఐ విచారణకు వైఎస్సార్‌సీపీ ఆందోళనలు

## వ్యూహం మార్చిన కూటమి ప్రభుత్వం

**(అంకుశం, అమరావతి, ఆగస్టు 8):**

ఆంధ్రప్రదేశ్‌లో మెగా డీఎస్సీ--2025 ఉపాధ్యాయ నియామకాల చుట్టూ రోజు రోజుకూ రాజకీయ ఉద్రిక్తత తీవ్రమవుతోంది. నియామకాల్లో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తుండగా అభ్యర్థుల నుంచి ఎలాంటి ప్రతిఘటన ఎదురు కాకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం వ్యూహం పన్నుతోంది. ఇందులో భాగంగానే ఉపాధ్యాయ పోస్టుల నియామకాల్లో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోలేదని అధికారుల చేత ప్రభుత్వం ఇప్పటికే రెండు మూడు సార్లు ప్రెస్‌మీట్లు ఏర్పాటు చేసి వాస్తవాలను చెప్పించారు. అయినప్పటికీ వైఎస్సార్‌సీపీ నేతలు ఆందోళనలు ఉధృతం చేయడంతో పాలకులే నేరుగా రంగంలోకి దిగి ఎంపికైన అభ్యర్థులకు అండగా నిలవడమే కాకుండా ఉద్యోగాలు రాని వారు నిరాశ చెందకుండా త్వరలో విడుదల చేసే డీఎస్సీకి ప్రిపేర్ కావాలని కోరుతున్నారు. నియామకాల్లో పెద్దఎత్తున అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ వైఎస్సార్‌సీపీ రాష్ట్రవ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు, ఆందోళనలు చేపట్టింది. అధికార టీడీపీ--జనసేన కూటమి ప్రభుత్వం ఈ ఆరోపణలను తీవ్రంగా తిప్పికొడుతూ, నియామకాలు పూర్తిగా పారదర్శకంగా జరిగాయని స్పష్టం చేస్తోంది. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను లక్ష్యంగా చేసుకుని వైఎస్సార్‌సీపీ ఆందోళనలు సాగిస్తుండగా, టీడీపీ శ్రేణులు ప్రత్యక్షంగా ఎదుర్కొంటున్నాయి. విజయవాడ, విశాఖపట్నం తదితర ప్రాంతాల్లో ఇరుపక్షాల మధ్య ఘర్షణలు చెలరేగాయి.

**వైఎస్సార్‌సీపీ ఆరోపణలు ఏమిటి?..**

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో పార్టీ డీఎస్సీ--2025 ప్రక్రియలో తీవ్రమైన అక్రమాలు జరిగాయని ఆరోపిస్తోంది. ప్రశ్నాపత్రాల తయారీ, అప్‌లోడింగ్‌లో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించడం వల్ల పేపర్ లీక్ అయ్యే అవకాశం కల్పించారని, ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్‌కు అధికారాలు కేంద్రీకరించి సాంప్రదాయ విధానాలను ఉల్లంఘించారని పార్టీ ఆరోపణలు చేస్తోంది. స్పోర్ట్స్ కోటా కింద రాత పరీక్ష రాయకుండానే నియామకాలు జరిగాయని, నకిలీ క్రీడా ధృవీకరణ పత్రాలతో కొందరు ఉద్యోగాలు పొందారని, జీవోలు మార్చి తర్వాత తిరిగి మార్చారని వాదిస్తోంది. మూడు లక్షలకు పైగా అభ్యర్థులు పరీక్ష రాసినా, మెరిట్ జాబితాలు స్పష్టంగా ప్రదర్శించకపోవడం, 0.1 మార్కుల తేడాతో అర్హులు ఉద్యోగాలు కోల్పోవడం వంటి అంశాలను లేవనెత్తుతోంది. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలనే డిమాండ్ చేస్తున్నారు.

**టీడీపీ వ్యూహాత్మక ప్రతిస్పందన..**

అధికార పక్షం ఆరోపణలను ‘రాజకీయ ప్రేరేపిత, ఆధారరహిత’మని తీవ్రంగా తిప్పికొడుతోంది. మెగా డీఎస్సీలో 16,347 ఉపాధ్యాయ పోస్టులను 148 రోజుల్లో భర్తీ చేశామని, మొత్తం ప్రక్రియ డిజిటల్‌గా, పారదర్శకంగా జరిగిందని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. హైకోర్టులో వైఎస్సార్‌సీపీ వేసిన పీఐఎల్‌లు కొట్టివేయబడ్డాయని, ఎలాంటి ఆధారాలు - మిగతా 2లో



# మోదీకి భజనపరులుగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్

**-- తెలంగాణ ఎత్తిపోతల పథకంతో కృష్ణడెల్టా ఎడారి**

**-- పేదల బియ్యంలో రూ.20 వేల కోట్ల అక్రమాలు**

**-- మీడియా సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య**

**(అంకుశం, విజయవాడ, ఆగస్టు 8):**




ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు మోదీకి భజనపరులుగా మారారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య ధ్వజమెత్తారు. అంతేకాకుండా రాష్ట్రంలో సాగునీరు, త్రాగునీరుకు అవసరమైన నీటి పారుదల ప్రాజెక్టులపై కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందని విమర్శించారు. శనివారం దాసరిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈశ్వరయ్య మాట్లాడుతూ కృష్ణానదిపై సూర్యాపేట వద్ద తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్‌గాంధీ ఎత్తిపోతల పథకం అక్రమమని, ఎటువంటి అనుమతులు లేకుండా ఏపీ వాటా నీటిని దోచుకునేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే కష్ణాడెల్టా ప్రాంతం వేలాది ఎకరాలకు సాగునీరు, లక్షలాదిమందికి త్రాగునీరు అందక ఎడారిగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు మౌనాన్ని వీడి వివాదస్పాదమైన ఈ ప్రాజెక్టుపై రెండు ప్రభుత్వాలు చర్చించుకుని సమస్య పరిష్కారానికి కషి చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడి మేరకు 95శాతం పనులు పూర్తి చేసుకున్న రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తిరోగమనంవైపు తీసుకెళ్లారని తెలిపారు. ఇదే కోవలో ఒరిస్సా ప్రభుత్వం నిర్మిస్తున్న నీటి ప్రాజెక్టులతో ఉత్తరాంధ్రకు తీరని నష్టం వాటిల్లితోందని, లక్షలాది ఎకరాలు, లక్షలాదిమందికి సాగునీరు, త్రాగునీరు కూడా కరవవుతుందని తెలిపారు. ఒరిస్సాలో కూడా కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్య ప్రభుత్వం ఉండటంతో చర్చించి రాష్ట్రానికి నష్టం జరగకుండా ఆ దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధాని మోదీని పొగిడే కార్యక్రమం తప్పితే రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి వివాదాలపై మాట్లాడి పరిష్కరించలేని పరిస్థితిలో కూటమి నేతలు ఉండటం బాధకరమన్నారు. పేదలకు ఆకలి తీర్చడానికి తీసుకువచ్చిన పీఎం గరీబ్ కళ్యాణ్ అన్నయోజన పథకం సజావుగా అమలు కావడంలేదని, భారీగా అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దాదాపుగా రూ.20 వేల కోట్లు అక్రమాలు చోటుచేసుకున్నాయని, దీనిపై నిజనిజాలు బయటపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ బియ్యం పంపిణీలో కేంద్రం, రాష్ట్రం వాటా ఎంతెంత, సరఫరా చేస్తున్నారా లేదా అనేది ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యేల అండదండలతో రాష్ట్రంలో రేషన్ బియ్యం పెద్దఎత్తున అక్రమ రవాణా జరుగుతోందని సీజ్ ద షిప్ అన్న పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవడంలో విఫలం చెందారని అన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి. దుర్గాభవాని, దోనేపూడి శంకర్ పాల్గొన్నారు.

# ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదు

- కాల్వలు తవ్వకుండానే అంకితమిచ్చారు
- రాజకీయాల కోసం ప్రాజెక్టుల అంశాన్ని బీఆర్ఎస్ తెరపైకి తెస్తోందన్న జూపల్లి
- పాలమూరు ప్రాజెక్టులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శ
- పాలమూరు-రంగారెడ్డి పూర్తికాకుండానే జాతికి అంకితం చేశారని మండిపాటు



# మా ప్రభుత్వం వచ్చాక ఆ పాలసీ రద్దు చేస్తాం



- డబ్బులు చెల్లిస్తే నష్టపోతారు జాగ్రత్త
- 10వేల ఎకరాలను ఎవరికో ధారాదత్తం చేయాలని చూస్తున్నారు
- బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక హిల్ట్ పాలసీ రద్దు చేస్తాం
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
- “యాగాలు చేయొచ్చు కానీ.. ప్రభుత్వం కూడా తన బాధ్యతలు

# ఏపీటీడీసీ ఆధ్వర్యంలో ఒక రోజు టూర్ ప్యాకేజీ

**-- విజయవాడ నుండి వాడపల్లి తిరిగి విజయవాడ**

**(అంకుశం, అమరావతి, ఆగస్టు 8):**

రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) ఆధ్వర్యంలో విజయవాడ-- వాడపల్లి -- విజయవాడ వాహన బస్సును శనివారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సెంట్రల్ రిజర్వేషన్ ఆఫీస్ కేంద్రం వద్ద ఏపీటీడీసీ జనరల్ మేనేజర్ టి.ఎస్.వి. నారాయణ లాంఛనంగా ప్రారంభించారు. భక్తులకు, పర్యాటకులకు అధునాతన సౌకర్యవంతమైన రవాణా, ఆహార వసతులతో ప్రణాళికాబద్ధమైన తీర్థయాత్ర అనుభవాన్ని అందించటంలో భాగంగా ప్యాకేజీని రూపకల్పన చేసినట్లు ఆయన అన్నారు. ప్రతీ శనివారం ఉదయం 4 గంటలకు ప్రారంభమై రాత్రి 7 గంటలకు తిరిగి విజయవాడ చేరుకుంటామన్నారు. ప్యాకేజీ ధర పెద్దలకు రూ. 1,160, పిల్లలకు రూ. 1,000 గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రుసుములో సౌకర్యవంత బస్సు రవాణా ఛార్జీలతో పాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజన వసతి కలిగి ఉంటాయని అన్నారు. ఆలయ దర్శనం టికెట్ ఛార్జీలను పర్యాటకులే స్వయంగా భరించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ప్రత్యేక యాత్రను సద్వినియోగం చేసుకోవాలనుకునే భక్తులు, పర్యాటకులు విజయవాడ బందర్ రోడ్, లెమన్ ట్రీ హోటల్ పక్కన ఉన్న సెంట్రల్ రిజర్వేషన్ ఆఫీస్ వద్ద నేరుగా సంప్రదించి తమ సీట్లను ముందుగానే బుక్ చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివద్ధి సంస్థ లిమిటెడ్ జనరల్ మేనేజర్ టి ఎస్ వి నారాయణ తెలిపారు.



# డీఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణ చేయాలి





స్పోర్ట్స్ అసోసియేషన్లలో చక్రం తిప్పిన కూటమి నేతలు డీఎస్సీ నియామకాల మెరిట్ జాబితా ఎందుకు విడుదల చేయలేదు

మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ....

**అంకుశం న్యూస్, అనంతపురం, ఆగస్టు : 8** డీఎస్సీ--2025కు సంబంధించి అక్రమాలకు స్పోర్ట్స్ అసోసియేషన్లలోనే బీజం పడిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆరోపించారు. ఆయా అసోసియేషన్లలో అధికార పార్టీ నేతలే ఉన్నాయని, వారి ప్రమేయంతోనే స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు జరిగాయన్నారు. డీఎస్సీ అక్రమాలతో పాటు విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌తో వైసీపీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయి. శనివారం దీక్షలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ, క్రిస్టియన్ మైనారిటీ, లీగల్ సెల్, సోషల్ మీడియా, ఐటి, బూత్ కమిటీ, ప్రచారం విభాగం, వాణిజ్య విభాగాలతో పాటు 24వ డివిజన్ నుంచి 50వ డివిజన్ల వరకు, రుద్రంపేట, అనంతపురం రూరల్ పంచాయతీల నాయకులు, కార్యకర్తలు కూర్చున్నారు. ముందుగా రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలకు నిరసనగా శిబిరం వద్ద శాంతి కపోతాలను అనంత వెంకటరామిరెడ్డి ఎగురవేసి రిలే దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్సీ ఫలితాలు విడుదలయ్యాక మెరిట్ జాబితాను ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. స్పోర్ట్స్ కోటాలో బేరసారాలు చేసి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో 6100 టీచర్ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తే అప్పట్లో 25 వేల పోస్టులున్నాయి, వాటిని భర్తీ చేయాలంటూ టీడీపీ నేతలు ఆందోళనలు చేశారన్నారు. తీరా కూటమి అధికారంలోకి వచ్చాక 6100 పోస్టుల నోటిఫికేషన్‌ను రద్దు చేసి 16 వేల పోస్టులకు కొత్తగా నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. తీరా నియామక ప్రక్రియలో అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘిం చి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. డీఎస్సీలో అన్యాయానికి గురైన వారి తరఫున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు చేస్తుంటే చంద్రబాబు, అధికార పార్టీ నేతలు చులకనగా మాట్లాడుతున్నారని తెలిపారు. డీఎస్సీలో ఎలాంటి అక్రమాలు జరగకపోతే సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. డీఎస్సీ కన్వీనర్‌ను పక్కన పెట్టి ఎస్సీఆర్టీ డైరెక్టర్‌కు పరీక్షల నిర్వహణ ఇవ్వడంలో లోగుట్టు ఏముందన్నారు. తాము ఆందోళనలు చేస్తుంటే గొంతునొక్కాలని ప్రయత్నిస్తున్నారని, అక్రమ అరెస్టులు, కేసులు పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పోలీస్‌కానిస్టేబుల్, గ్రూప్ 2 ఇతరత్రా పోస్టులు ఖాళీగా ఉన్నా మళ్లీ డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తాం..ప్రిపేర్ అవ్వండి అంటూ ఉచిత సలహాలు ఇస్తున్నారని తెలిపారు. ఇదంతా డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమేనన్నారు. కర్నూలులో టీచర్లతో నిరసనలు చేయిస్తున్నారని, తాము అర్హులైన అభ్యర్థులకు వ్యతిరేకం కాదన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఎలాంటి అర్హత లేకుండా స్పోర్ట్స్, దివ్యాంగుల కోటాలో కొంత మంది ఉద్యోగాలు పొందారని.. పరీక్షల నిర్వహణలో లోపాలను తాము ప్రశ్నిస్తున్నామని స్పష్టం చేశారు. స్పోర్ట్స్ కోటాకు సంబంధించి 470 మంది జాబితా ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే గంజాయి బ్యాచ్, రౌడీషీటర్లు ఉన్నారంటూ అధికార పార్టీ నేతలు విమర్శించడాన్ని అనంత వెంకటరామిరెడ్డి తీవ్రంగా ఖండించారు. అలా విమర్శలు చేస్తున్న వారు పక్కన ఎవరెవరు ఉన్నారో చూసుకోవాలని చురకలంటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లు దాటిందని, ఫీజురీయింబర్స్‌మెంట్ కింద రూ.9500 బకాయిలు చెల్లించాలని కోరడం తప్పా? అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి 25 నెలలు గడిచినా ఎందుకు ఇవ్వలేదన్నారు. డీఎస్సీ నియామకాలకు సంబంధించి అక్రమాలు జరగకపోతే.. నిజంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు చిత్తశుద్ధి ఉంటే సీబీఐ విచారణ కోరి తన నిజాయితీని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. డీఎస్సీ అక్రమాలపై పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్న సమయంలో పాఠశాల విద్య సెక్రటరీ కోన శశిధర్‌ను, జీఏడీ స్పెషల్ సీఎస్ రావత్‌లను హఠాత్తుగా ఎందుకు బదిలీ చేశారని ప్రశ్నించారు. ఇదే సమయంలో గతంలో టీటీడీలో పని చేసిన శ్యామలరావును పాఠశాల విద్య సెక్రటరీగా ఎందుకు తీసుకొచ్చారు? ఇప్పుడు ఆయనతో ఎలాంటి కథలు చెప్పించబోతున్నారు? అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు ఎక్కడకు వెళ్లినా గంజాయి బ్యాచ్.. గంజాయి బ్యాచ్ అంటున్నారని.. నిజంగా రాష్ట్రంలో గంజాయి దొరుకుతుంటే ఈ ప్రభుత్వ వైఫల్యం కాదా? అని అన్నారు. అధికార పార్టీ నేతలు నోరుంది కదా అని ఎలాపడితే అలా మాట్లాడితే తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ రోజుతో రిలే నిరాహార దీక్షలు మాత్రమే ముగుస్తాయని, తమ ఉద్యమం కాదని స్పష్టం చేశారు. ఈ నెల 10వ తేదీన డీఎస్సీ అక్రమాలపై అనంతపురం నగరంలోని పవర్ ఆఫీస్ నుంచి పాతూరులోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# డీఎస్సీ ఉపాధ్యాయుల విజయాన్ని కించపరిస్తే చూస్తూ ఊరుకోం

## కదిరి పట్టణ టీడీపీ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్



**అంకుశం న్యూస్,కదిరి,ఆగస్టు:8:** జగన్ వ్యాఖ్యలు నిరుద్యోగ యువతను అవమానించడమే -- కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద ఉపాధ్యాయుల నిరసనకు సంపూర్ణ సంఘీభావం. సంవత్సరాల తరబడి కష్టపడి చదివి,పోటీ పరీక్షల్లో తమ సత్తా చాటి డీఎస్సీ--2025 ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన యువత విజయాన్ని రాజకీయ అక్కసుతో కించపరిచే ప్రయత్నం చేస్తే తెలుగుదేశం పార్టీ చూస్తూ ఊరుకోదని కదిరి పట్టణ టీడీపీ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ హెచ్చరించారు.కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద డీఎస్సీ ఉపాధ్యాయులు చేస్తున్న నిరసన వైఎస్సార్‌సీపీ నేతల వ్యాఖ్యలకు గట్టి సమాధానం అని ఆయన అన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి డీఎస్సీ ఉద్యోగం అంటే రాజకీయ నాయకుల దయతో ఇచ్చే పదవి కాదు అది యువత చెమటతో,కన్నీటితో, ఏళ్ల తరబడి చేసిన కష్టంతో సాధించుకున్న విజయం.ఆ విజయాన్ని ప్రశ్నించే ముందు ఒక్కసారి ఆ నిరుద్యోగ యువత పడిన కష్టాన్ని గుర్తు చేసుకోండి”అని డైమండ్ ఇర్ఫాన్ తీవ్రంగా వ్యాఖ్యానించారు.ఐదేళ్లు చదివిన యువతను ఐదు నిమిషాల రాజకీయంతో అవమానిస్తారా ఒక్క డీఎస్సీ ఉద్యోగం కోసం అభ్యర్థులు సంవత్సరాల తరబడి చదివారని,కోచింగ్‌లు తీసుకున్నారని,ఉద్యోగం వస్తుందో రాదో తెలియక ఎన్నో ఒత్తిళ్లను ఎదుర్కొన్నారని ఆయన అన్నారు.ఒక అభ్యర్థి విజయం వెనుక అతని తల్లిదండ్రుల త్యాగం ఉంటుంది.కుటుంబ సభ్యుల ఆశ ఉంటుంది.ఎన్నో నిద్రలేని రాత్రులు ఉంటాయి.అలాంటి విజయాన్ని రాజకీయ విమర్శల కోసం కించపరచడం అంటే కేవలం ఒక అభ్యర్థిని కాదు రాష్ట్రంలోని లక్షలాది నిరుద్యోగ యువతను అవమానించినట్టే అని అన్నారు.ఉద్యోగం ఇవ్వలేకపోయిన వారు ఉద్యోగం సాధించిన వారిని ప్రశ్నిస్తారా వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్న సమయంలో నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురు చూసిందని,డీఎస్సీ కోసం ఆశగా ఎదురుచూసిన అభ్యర్థుల ఆశలు నెరవేరలేదని డైమండ్ ఇర్ఫాన్ విమర్శించారు.మీ పాలనలో ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం యువత రోడ్లపై తిరిగింది.ఇప్పుడు కూటమి ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించి ఉద్యోగాలు ఇస్తే మాత్రం ఆ ఉద్యోగాలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఇది మీ రాజకీయ అక్కసు తప్ప మరొకటి కాదు అని మండిపడ్డారు.యువతకు ఉద్యోగాలు ఇవ్వలేని పాలన ఒక వైపు ఉద్యోగాలు సాధించిన యువతను అభినందించే పాలన మరో వైపు.ఈ రెండింటి మధ్య తేడాను రాష్ట్ర ప్రజలు ఇప్పటికే గమనించారు అని అన్నారు.సిఫారసు'తో కాదు.. సామర్థ్యం'తో ఉద్యోగం డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు ఎవరి సిఫారసుతోనో, ఎవరి దయతోనో ఉద్యోగాలు పొందలేదని డైమండ్ ఇర్ఫాన్ స్పష్టం చేశారు.వారి చేతిలో ఉన్నది రాజకీయ నాయకుడి సిఫారసు కాదు పుస్తకం వారి వెనుక ఉన్నది డబ్బు బలం కాదు తల్లిదండ్రుల ఆశీర్వాదం.వారి ఆయుధం రాజకీయ పలుకుబడి కాదువారి ప్రతిభ అందుకే వారి విజయాన్ని అవమానించే హక్కు ఎవరికీ లేదు అని అన్నారు.నారా లోకేష్‌ను చూసి నేర్చుకోవాలి యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని డైమండ్ ఇర్ఫాన్ అన్నారు.డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ విమర్శలు చేయడం కంటే యువతకు ఎలా ఉద్యోగాలు ఇవ్వాలి విద్యా వ్యవస్థను ఎలా బలోపేతం చేయాలి అనే విషయాలను నారా లోకేష్ బాబు గారిని చూసి నేర్చుకోండి.రాజకీయాల్లో పదవులు మాత్రమే కాదు బాధ్యత కూడా ఉంటుందని తెలుసుకోండి అని హితవు పలికారు.ఉపాధ్యాయుల ఆవేదనకు టీడీపీ అండ కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద తమ న్యాయమైన ఆవేదనను వ్యక్తం చేస్తున్న డీఎస్సీ ఉపాధ్యాయులకు కదిరి పట్టణ తెలుగుదేశం పార్టీ తరఫున సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తున్నామని డైమండ్ ఇర్ఫాన్ తెలిపారు.

# ప్రతి కుటుంబానికి న్యాయం,ప్రతి అర్జీకి పరిష్కారం చూపడమే మాలక్ష్యం

## ప్రజా దర్బార్లో అర్జీలు స్వీకరించిన మంత్రి వాసంశెట్టి సుభాష్



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 08:** ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు “ప్రజా దర్బార్” కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శనివారం రామచంద్రపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మంత్రి అర్జీలు స్వీకరించారు. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు, రోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై మొత్తం 34 అర్జీలు అందాయి. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించిన మంత్రి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి సమస్యలు ఒకే వేదికపై పరిష్కారం పొందేలా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజాసేవ అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ముందుకు సాగుతోందన్నారు. ప్రజల కష్టాలు తెలుసుకోవడం మాత్రమే కాకుండా వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.

ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని చివరి దశ వరకు పర్యవేక్షిస్తూ, అర్హులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ వేగవంతమైన చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావడంతో పాటు త్వరితగతిన పరిష్కారం పొందుతున్నారని, ఇది ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ, రూరల్ మండల అధ్యక్షులు, కాజులూరు మండల అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి,కూటమి నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సమగ్ర ఆరోగ్య పరీక్షణ లక్ష్యంతో పిల్లలకు ఆర్బిఎస్ స్క్రీనింగ్



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 08:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలో ఐసిడిఎస్ రంగంపేట ప్రాజెక్ట్ అనపర్తి సెక్టార్(కోడ్ నెంబర్ 0417274) సూర్యశ్రీ థియేటర్ వద్దగల అంగన్వాడి కేంద్రంలో ఆర్ బి ఎస్ కే స్క్రీనింగ్ నిర్వహించడం జరిగింది. వ్యాధులు,పోషకాహార లోపాలు,ఎదుగుదల సమస్యలు ఏమైనా ఉన్నాయా అనే వాటి పై పిల్లలకు సమగ్ర ఆరోగ్య పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త వి కరుణ,ఏఎన్ఎం అచ్యుతాంబ,మణి, రాజకుమారి,నీలిమ తదితరులు ఉన్నారు.

## నారా లోకేష్ రాజీనామా చేయాలి

డీఎస్సీ--2025 నియామకాల అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి

మాజీ ఎమ్మెల్యే ఉషశ్రీ చరణ్ ...







**అంకుశం న్యూస్, పెనుకొండ ఆగస్టు : 8** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు, మాజీ మంత్రివర్యులు, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో, యూత్, విద్యార్థి, సోషల్ మీడియా విభాగాలు, వైసీపీ నాయకులు, కార్యకర్తల భాగస్వామ్యంతో రొద్దం మేజర్ పంచాయతీలో డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలంటూ మూడవరోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ డీఎస్సీ--2025 నియామకాల్లో జరిగిన అక్రమాలు, అవకతవకలపై నిష్పక్షపాతమైన స్వతంత్ర సీబీఐ విచారణ జరపాలని, ఈ అక్రమాలకు రాజకీయ బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి కష్టపడి చదివిన నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటమాడటం దారుణమని, డీఎస్సీ అభ్యర్థుల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకుని వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శిస్తూ, నిరుద్యోగ భృతి సహా యువతకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించి యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడం సరికాదని అన్నారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు, అక్రమాలపై పూర్తి స్థాయి విచారణ జరిగే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని, యువతకు అండగా, నిరుద్యోగుల హక్కుల కోసం ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఉషశ్రీ చరణ్ స్పష్టం చేశారు. డీఎస్సీ అభ్యర్థుల న్యాయం కోసం నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం అక్రమాలపై నిజం తేలే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమరం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులు, యువజన, విద్యార్థి, సోషల్ మీడియా విభాగాల నాయకులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొని రిలే నిరాహార దీక్షకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

## ధర్మవరంలో 32 మంది లబ్ధిదారులకు 15,36,742 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి సత్య కుమార్



**అంకుశం న్యూస్ ధర్మవరం, ఆగస్టు 08** ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనారోగ్య సమస్యలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం ఎంతో ఊరటనిచ్చేలా నిలిచింది. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గానికి చెందిన మొత్తం 32 మంది లబ్ధిదారులకు రూ.15,36,742 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా పంపిణీ చేశారు. ఖరీదైన వైద్య చికిత్సల వల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపయోగకరంగా మారుతుందని పేర్కొన్నారు. అనారోగ్యం అనేది ముందస్తు హెచ్చరిక లేకుండా ఎవరినైనా, ఎప్పుడైనా ప్రభావితం చేసే పరిస్థితి అని, అలాంటి క్లిష్ట సమయంలో కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి గొప్ప భరోసాగా నిలుస్తోందన్నారు. పేద ప్రజలకు అవసరమైన వైద్య చికిత్సలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం, సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. వైద్య ఖర్చుల భారంతో ఏ కుటుంబమూ ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారికి వేగంగా ఆర్థిక సహాయం అందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని అందించేందుకు తాము నిరంతరం కృషి చేస్తున్నామని, భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు కొనసాగిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ క్లిష్ట సమయంలో అందించిన ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబాలకు ఎంతో అండగా నిలిచిందని ఆనందం వ్యక్తం చేశారు.

# సాహిత్యవిమర్శ కూడా విమర్శకు గురికావాలి



**ఆచార్య రాచపాలెం**

**ఘనంగా అరసం "విమర్శ - పాఠశాల" ప్రారంభం**

**అంకుశం న్యూస్‌అనంతపురము, ఆగష్టు 8 :** ఆధునిక కాలంలో శాస్త్రస్థాయికి ఎదుగుతున్న సాహిత్య విమర్శ కూడా విమర్శకు గురికావాలని కేంద్ర సాహిత్యఅకాడమీ అవార్డు గ్రహీత, ఏపీ అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులు, సుప్రసిద్ధ సాహితీ విమర్శకులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో "సాహిత్య విమర్శ: పాఠశాల" శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఆర్డీటి ఎకాలజీ సెంటర్లో రెండురోజుల పాటు జరగనున్న తరగతుల ప్రారంభ సభకు, అరసం జిల్లా అధ్యక్షులు భీమిరెడ్డి ఈశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. తొలుత విద్యార్థులు పేర్ల నమోదు చేసుకుని, తర్వాత పరస్పర పరిచయం చేసుకున్నారు. ముఖ్య అతిథిగా అరసం రాష్ట్ర కార్యదర్శి శరత్ చంద్ర జ్యోతిశ్రీ, ఆత్మీయ అతిథిగా అరసం సామాజిక మాధ్యమాల నిర్వహణ కార్యదర్శి ఏఎంఆర్ ఆనంద్ హాజరయ్యారు. ప్రముఖ సాహితీ విమర్శకులు, అరసం రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖరరెడ్డి అవగాహనా ప్రసంగం చేశారు. గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డా. వికె పద్మావతి, మీనాక్షమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రమాకాంత్ రమణ సభలో తమ సందేశమిచ్చారు. అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి డా. తన్నీరు నాగేంద్ర సభకు ఆహ్వానం పలికి, చక్కగా నిర్వహించారు. మొదటి తరగతిలో విశ్రాంత అధ్యాపకులు, సాహితీ విమర్శకులు డా. కె నాగేశ్వరాచారి సాహిత్య విమర్శ, నిర్వచనం, ప్రయోజనం అనే అంశంపై మాట్లాడారు. రెండవ తరగతిలో ఆచార్య రాచపాలెం చంద్రశేఖరరెడ్డి "తెలుగు సాహిత్య విమర్శ పుట్టుక- వికాసం" గురించి వివరించారు. మూడవ తరగతిలో డా. కె నాగేశ్వరాచారి "సాహిత్య విమర్శకులు- అర్హతలు, బాధ్యతలు" గురించి విపులంగా ప్రసంగించారు. చివరిగా విద్యార్థులు - ఉపాధ్యాయులు సంభాషణ అర్థవంతంగా సాగింది. ఈ సందర్భంగా ఆచార్య రాచపాలెం మాట్లాడుతూ, సమాజం - సాహిత్యం - సాహిత్య విమర్శ మధ్య విడదీయరాని సంబంధం ఉందన్నారు. సాహిత్యానికి జన్మస్థానం గమ్యస్థానం సమాజమే అని రారా అన్నారని, సాహిత్య విమర్శకు కూడా జన్మస్థానం గమ్యస్థానం సమాజమే అని రాచపాళెం అన్నారు. సాహిత్యంలోనూ, సమాజంలోనూ విమర్శ అనేది ఒక ప్రజాస్వామిక ప్రక్రియ అన్నారు. సాహిత్య విమర్శ ఎంతో గొప్పదని ఆచార్య రాచపాలెం అభిప్రాయపడ్డారు. తెలుగులో సాహిత్య విమర్శ నిరంతరం ఎదుగుతూ, జాగరూకతతో ఉందన్నారు. పరిణామక్రమంలో విమర్శ కూడా శాస్త్ర స్థాయికి చేరుకుంటూ ఉందన్నారు. సాహిత్య విమర్శ భారతీయ భాషల్లో ఆధునిక ప్రక్రియ అన్నారు. ప్రాచీన కాలంలో ప్రత్యేక ప్రక్రియగా లేకపోయినా, విమర్శ అవసరాన్ని తిక్కన గుర్తించారని తెలిపారు. సాహిత్య విమర్శను సంప్రదాయ, ఆధునిక విమర్శగా రెండురకాలుగా విభజించుకోవచ్చన్నారు. అనేక పత్రికలు సాహిత్య విమర్శను ఎంతగానో ప్రోత్సహించాయన్నారు. కట్టమంచి రామలింగారెడ్డి రాసిన "కవిత్వతత్త్వ విచారం" గ్రంథం ఆధునిక తెలుగు సాహిత్య విమర్శకు పరిణతరూపమన్నారు. సామాజిక, సాహిత్య చరిత్రలు కలిసి పయనిస్తాయని కట్టమంచి రాశాడన్నారు. కవిత్వంలో వస్తువు, శిల్పం రెండూ ముఖ్యమని, పాత్రలు సహజంగా ఉండాలని చెప్పారు. పింగళి సూరన తర్వాత, ఆధునిక సాహిత్య విమర్శకు గొప్ప ప్రేరణ వేమన అని రాచపాలెం అన్నారు. ప్రాచీన తెలుగు కవిత్వంలో శిల్పరహస్యాలను విశ్వనాథ సత్యనారాయణ విశ్లేషించారన్నారు. అభ్యుదయ కవిత్వం మొదలైనప్పుడే, అభ్యుదయ సాహిత్య విమర్శ మొదలైందన్నారు. తెలుగు సాహిత్య విమర్శ సంఘర్షిస్తూ ముందుకు సాగిందన్నారు. విమర్శ ప్రగతి సోపానమని, 1950 తర్వాత గొప్ప సాహిత్య విమర్శ వచ్చిందని, అనేక సిద్ధాంత గ్రంథాలు వచ్చాయని వివరించారు. తెలుగు సాహిత్య విమర్శ ఎదగడానికి, అభివృద్ధి చెందడానికి దోహదం చేసిన సంఘటనలు కొన్ని ఉన్నాయన్నారు. గురజాడ, చలం, జాషువా శతజయంతుల సందర్భంగా చర్చలు, సదస్సులతో విమర్శ మరింత మెరుగుపడిందన్నారు. 1990 తర్వాత సాహిత్య విమర్శలో మూల్యాంకనం, పునర్మూల్యాంకనం ప్రస్తావనకు వచ్చాయన్నారు. సామాజిక సందర్భం మారినప్పుడు సాహిత్య సూత్రాలు కూడా మారతాయన్నారు. సాహిత్య విమర్శకు గొప్ప సూత్రాలనందించిన రాచమల్లు రామచంద్రారెడ్డి, త్రిపురనేని మధుసూదనరావు ఈ ప్రక్రియకు రెండు స్తంభాల్లాంటి వారన్నారు. మార్క్సిస్టులు భౌతిక వాదులని, కుల వ్యతిరేకులని రాచపాలెం చెప్పారు. ఎస్వీ రామారావు, సంపత్కుమారాచార్య, యాకుబ్ వంటి కొందరే దాని జోలికి వెళ్ళారని రాచపాలెం వివరించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధిచెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి, మనోజ్





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 08:** సీఎం సహాయనిధి అనేది పేద ప్రజలకు ప్రభుత్వం అందించే పెద్ద భరోసా అని అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఇది ఒక వరం వంటిదని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం అనపర్తి మండలం రామవరంలో అనపర్తి నియోజకవర్గానికి సంబంధించి 40 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వైద్య సహాయ నిమిత్తం రూ. 23,63,164 విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ వైసీపీ నాయకులు మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం లేదని విమర్శిస్తుంటారని మీ హయాంలో సీఎం సహాయనిధి ఎంతమందికి ఇచ్చారని ప్రశ్నించారు. అదేవిధంగా చేనేత కార్మికులకు ఒక్కొక్కరికి రూ.25 వేలు వారి అకౌంట్లో వేయడం జరిగిందని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, 2029 జరిగే సాధారణ ఎన్నికల్లో కూటమి అద్భుత విజయం సాధించే దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే నల్లమిల్లి కోరారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), గోదావరి జిల్లాల జనసేన పార్టీ సమన్వయకర్త రావాడ నాగు, మాజీ జెడ్పీటీసీ పడాల వెంకట రామారెడ్డి (పడాల రాము), మాజీ సర్పంచులు గొల్లు హేమ తులసి, గిరడాగంగాభవాని, మామిడిశెట్టి శ్రీను, మండల బిజెపి మాజీ అధ్యక్షులు తాడి గంగిరెడ్డి, బాబూరావు తదితరులు ఉన్నారు.

## సిఐటియు,ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**అంకుశం న్యూస్,కదిరి,ఆగస్టు:8:** సీఐటీయూ,ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు మద్దతు ధర చట్టం చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,వ్యవసాయ కార్మికులకు 200 రోజులు పనులు కల్పించాలని,పాత పద్ధతిలోని ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని,జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలగా ప్రకటించాలని,ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10 వ తేదీన జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శనివారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా నుండి కాలేజీ సర్కిల్,అంబేద్కర్ సర్కిల్,ఇందిరా గాంధీ సర్కిల్ మీదుగా టవర్ క్లాక్ వరకు ర్యాలీగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్. నరసింహులు,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివన్న నాయకులు జగన్మోహన్,బాబ్జాన్, ముస్తాక్,సుధాకర్ రెడ్డి,శ్రీరాములు,బాలకృష్ణ,జనార్దన్ ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్, హర్ష,అంజి,అనిల్ పాల్గొన్నారు.

# చేనేతలకు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది
# నేతన్నల కుటుంబాల్లో వెలుగులు నింపుతాం





**నేతన్నలు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మారాలి**

**చేనేత కళను కాపాడుతూ ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వ చర్యలు**

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు:** చేనేత రంగాన్ని మరింత లాభసాటిగా తీర్చిదిద్దేందుకు నేతన్నలు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించు కోవడంతో పాటు, ప్రస్తుత మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా కొత్త డిజైన్లు, నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచించారు. శుక్రవారం రామచంద్రపురం రూరల్ మండలం ఆదివారపుపేటలోని శ్రీ శివ బాలయోగి మహారాజ్ చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం సమావేశ మందిరంలో నిర్వహించిన చేనేత నేతన్నల సంక్షేమం, పురోగతిపై ముఖాముఖి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్న సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు చేనేత కళ ప్రతీకగా నిలిచిందన్నారు. తరతరాలుగా ఈ కళను సజీవంగా ఉంచుతున్న నేతన్నల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు.

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని చేనేత కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి, చేనేత రంగం అభివృద్ధి చెందితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. డీబీటీ పద్ధతి ద్వారా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం నేతన్నల కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తోందన్నారు.

ప్రతి అర్హ చేనేత కార్మికుడికి సంవత్సరానికి రూ.25,000 చొప్పున నేరుగా ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. అలాగే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న అర్హ చేనేత కార్మికులకు నెలకు రూ.4,000 చొప్పున పింఛన్ అందిస్తున్నామని, జిల్లాలో 3,863 మంది నేతన్నలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. మగ్గం ఆధారిత చేనేత కార్మికులకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ కార్మికులకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం అనేక చేనేత సహకార సంఘాలు ప్రభుత్వ శాఖల ఆర్డర్లపైనే ఆధారపడుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఈ పరిస్థితి నుంచి బయటపడి ప్రైవేట్ రంగం, ఈ-కామర్స్ వేదికలు, దేశవ్యాప్త ఓపెన్ మార్కెట్లలో అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. దక్షిణ భారతదేశంతో పాటు ఉత్తర భారతదేశంలో కూడా చేనేత వస్త్రాలకు మంచి డిమాండ్ ఉందని, మార్కెట్ అభిరుచులను అధ్యయనం చేసి ఉత్పత్తులను రూపొందిస్తే ఆదాయం గణనీయంగా పెరుగుతుందని అన్నారు. ప్రస్తుత తరం అభిరుచులకు అనుగుణంగా రంగులు, నమూనాలు, డిజైన్లు, వస్త్ర రకాల్లో నూతనత్వం తీసుకురావాలని మంత్రి సుభాష్ సూచించారు. వినియోగదారులను ఆకట్టుకునే నాణ్యమైన ఉత్పత్తులను రూపొందిస్తే చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ లభిస్తుందని చెప్పారు. ఆధునిక డిజైన్లతోపాటు సంప్రదాయ కళాత్మకతను జోడించి ఉత్పత్తులు రూపొందించడం ద్వారా యువతను కూడా చేనేత రంగం వైపు ఆకర్షించవచ్చని అభిప్రాయపడ్డారు. జాతీయ చేనేత అభివృద్ధి పథకం ద్వారా అవసరమైన పనిముట్లను 90 శాతం వరకు సబ్సిడీతో అందిస్తున్నామని మంత్రి తెలిపారు. సహకార చేనేత కార్మికుల పొదుపు పథకం, చేనేత ముద్ర పథకం ద్వారా రుణ సదుపాయాలు, ఆర్థిక భద్రత కల్పిస్తున్నామని చెప్పారు. చేనేత సహకార సంఘాలు స్వయం సమృద్ధి సాధించి ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. "చేనేత కళను కాపాడుదాం... నేతన్నల కుటుంబాలకు అండగా నిలుద్దాం... అని మంత్రి సుభాష్ పిలుపునిచ్చారు. ముందుగా ఆదివారపుపేటలో తెలుగుదేశం పార్టీ రెండేళ్ల పాలన, చేసిన సంక్షేమ విజయాలపై మంత్రి సుభాష్ డోర్-టు-డోర్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో హ్యాండ్లూమ్ ఏడీఓలు వెంకటేశ్వరరావు, జి. గుర్రాజు, రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, చేనేత కళాకారులు, సహకార సంఘాల ప్రతినిధులు, నేతన్నలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ శాంతియుతంగా దర్నాచేస్తుంటే వారిపై దాడులు చేయించడం ప్రభుత్వ అసమర్థతకి నిదర్శనం

**మూడో రోజు దీక్షల్లో పాల్గొన్నమాజీ మున్సిపల్ చైర్మన్ తోపాటు వైసీపీకి నేతలు**






**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 08:** డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మండపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న మూడో రోజు రిలే నిరాహార దీక్షల్లో మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్ పతివాడ రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీఎస్సీ విషయంలో విద్యార్థులు, నిరుద్యోగ అభ్యర్థులకు జరిగిన అన్యాయంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఉద్యోగం కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడటం సరికాదన్నారు. డీఎస్సీ వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేసి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులపై ఎలాంటి నిర్బంధాలు విధించకూడదన్నారు. ప్రజా సమస్యలపై ఉద్యమించడం ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఉన్న హక్కు అని పేర్కొన్నారు. డీఎస్సీ బాధితులకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం మొండివైఖరి వీడి అభ్యర్థులతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీలో అక్రమాలను నిరసిస్తూ కదిరిలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో మూడవరోజు నిరసన దీక్షలు




అంకుశం న్యూస్,కదిరి,ఆగస్టు:8:కదిరి లో మూడవ రోజు రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రెడ్డెప్ప రమేష్ రెడ్డి,రాష్ట్ర ఆర్గనైజింగ్ ఆక్టివిటీ సెక్రటరీ వజ్ర భాస్కర్ రెడ్డి,సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ రాష్ట్ర పట్టణ అధ్యక్షులు బాబ్జాన్,రూరల్ మండల కన్వీనర్ మణికంఠ,ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి,రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కృష్ణా నాయక్,రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి జైనుల్లా,జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి గంగాధర్,జిల్లా మహిళా కార్యదర్శి లక్ష్మిదేవి,తాజా మాజి కౌన్సిల్లర్ మొరపూరి రామ్ ప్రసాద్,షాను మెగా డీఎస్సీ దగా డీఎస్సీ దీనికి పూర్తిగా భాద్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని వైస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు మూడవ రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న, కదిరి నియోజకవర్గం లోని వైస్సార్సీపీ రాష్ట్రసంయుక్త కార్యదర్శి లింగాల లోకేశ్వర రెడ్డి,రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి వల్లమ్ రాజేంద్ర,పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షులు సాయి నిఖిల్ రెడ్డి,నియోజకవర్గం యూత్ అధ్యక్షులు రమేష్ యాదవ్ పట్టణ యూత్ అధ్యక్షులు ఎన్.బాబా, మైనారిటీ విభాగం నియోజకవర్గం అధ్యక్షులు ఖాన్ మహబూబ్,పట్టణ విభాగం సాధాకత్ అలీ,వాణిజ్య విభాగం అధ్యక్షులు పీఎండీ.షకీల్,ఎస్టీ విభాగం బాబు, పబ్లిసిటీ విభాగం హసీనా షాజాదే,భూత్ వింగ్ ప్రెసిడెంట్ ఎహెసాన్, వివిధ అనుబంధ విభాగలా అధ్యక్షులు సభ్యులు,మున్సిపల్ వివిధ వార్డునాయకులు 30 వార్డు అబు,17 వార్డు ఇర్ఫాన్ ఖాన్,24వార్డు జాబివుల్లా,23వార్డు జాబిఉల్ల,ఉమ్మర్,12 వార్డు మైను,అయూబ్,14 వ వార్డు మొఘల్ ఇర్ఫాన్,16 వార్డు సంజయ్ బాబు తదితరులు దీక్షలో పాల్గొన్నారు.